నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

యాదాద్రి భువనగిరి

బుధవారం 4 అక్టోబర్ 2023 | YADADRI BHUVANAGIRI | పేజీలు : 12
WEDNESDAY, OCTOBER 4, 2023 | | PAGES


# ఆడబిడ్డలకు సర్కారు సారె

**బతుకమ్మ పండుగకు కానుకగా చీరెలు అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం**



వివిధ రకాల రంగులు..

250 డిజైన్లతో చీరెలు సిద్ధం

జిల్లాలో 2.69 లక్షల మందికి పంపిణీ

ఇప్పటికే జిల్లాకు చేరిన 2,00,040 శారీస్

మండల కేంద్రాలకు తరలించిన అధికారులు

నేడు ఎమ్మెల్యేల చేతుల మీదుగా ప్రారంభం

అన్ని ఏర్పాట్లు చేసిన అధికార యంత్రాంగం

4లో..



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను బీఆర్ఎస్ సర్కారు గౌరవిస్తున్నది. స్వరాష్ట్రంలో బతుకమ్మ పండుగను గుర్తించి వైభవంగా నిర్వహిస్తున్నది. పండుగకు కానుకగా ఆడబిడ్డలకు ఏటా బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్నది. రకరకాల రంగులు, 250 డిజైన్లతో నాణ్యత గల చీరెలను అందిస్తున్నది. ఈ సారి జిల్లాలో 2.69లక్షల చీరెలను పంపిణీ చేయనున్నది. ఇప్పటికే 2లక్షల చీరెలు జిల్లాకు చేరాయి. బుధవారం ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు చీరెల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. ఈ మేరకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. 18 ఏండ్లు నిండిన పేద మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం 2017 నుంచి బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్నది. చీరెల నాణ్యత, రంగులు, డిజైన్లలో మార్పులకు ఎప్పటికప్పుడు మహిళల అభిప్రాయాలు తీసుకొని నేత కార్మికులకు ఆర్డర్లు ఇస్తున్నది. ఈ సారి మరింత మెరుగైన చీరెలు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

*– యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 3 (నమస్తే తెలంగాణ)*

# బీఆర్ఎస్‌లో ఎన్నికల జోష్

**మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు పర్యటనలతో సమరోత్సాహం**

ఉమ్మడి నల్లగొండ జిల్లా బీఆర్ఎస్‌లో ఫుల్ జోష్ కనిపిస్తున్నది. ఎన్నికలెప్పుడొచ్చినా సిద్ధమేనంటూ కదన కుతూహలంతో ముందుకు సాగుతున్నది. ఓ వైపు అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రజల్లోకి వెళుతూనే మరోవైపు పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కార్యక్రమాలు చేపడుతున్నది. కాంగ్రెస్, బీజేపీ లాంటి విపక్షాలు తేల్చుకోలేని గందరగోళ పరిస్థితుల్లో ఉండగా ఆ పార్టీల శ్రేణులు తీవ్ర నైరాశ్యంలో కొట్టుమిట్టాడుతున్నాయి. ఇదే సమయంలో సీఎం కేసీఆర్ సర్కారు చేస్తున్న అభివృద్ధితోపాటు బీఆర్ఎస్ అనుసరిస్తున్న స్పష్టమైన వ్యూహం ఇతర పార్టీ శ్రేణులను ఆలోచింపజేస్తున్నది. దీంతో పెద్ద సంఖ్యలో నిత్యం బీఆర్ఎస్‌లోకి వలసలు వెల్లువలా కొనసాగుతున్నాయి. వీటికి తోడు గత వారం రోజులుగా జిల్లాలో మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు పర్యటనలు గులాబీ శ్రేణుల్లో మరింత ఉత్తేజాన్ని నింపాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సభలకు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి సక్సెస్ చేయడం విశేషం. ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ ఉద్ధండులుగా చెప్పుకొనే నేతలంతా 60 ఏండ్లుగా జిల్లాకు చేసిందేమీ లేదని, ఇక ముందు కూడా వాళ్లతో ఒరిగేదేమీ లేదని హెచ్చరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సర్కారుతోనే నల్లగొండ అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకుపోతుందంటూ లెక్కలతో వివరించారు. అభివృద్ధి కొనసాగాలన్నా, మరింత మెరుగైన కార్యక్రమాలు జరుగాలన్నా బీఆర్ఎస్ సర్కారుతోనే సాధ్యమని ప్రజలకు స్పష్టం చేశారు.

*– నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్ 3 (నమస్తే తెలంగాణ)*

5లో..

నియోజకవర్గాల్లో అభివృద్ధి పనుల జాతర

నిత్యం ప్రజాక్షేత్రంలోనే ఎమ్మెల్యేలు

పెద్ద సంఖ్యలో ఇతర పార్టీల నుంచి వలసలు

కదన కుతూహలంతో గులాబీ శ్రేణులు

ఎన్నికలెప్పుడొచ్చినా సై అంటున్న బీఆర్ఎస్

అభ్యర్థుల వెతుకులాటలో విపక్షాలు, ఆయా పార్టీల శ్రేణుల్లో నైరాశ్యం



## సంక్షేమంలో తెలంగాణ నంబర్ వన్



అభివృద్ధిలో ఆదర్శంగా గ్రామాలు

సీఎం కేసీఆర్ పాలనలోనే అన్ని వర్గాలకు చేయూత

గృహలక్ష్మితో పేదల సొంతింటి కల సాకారం

పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

ఆత్మకూరు(ఎం)లో గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

2లో..

## చందూరు రెవెన్యూ డివిజన్ కార్యాలయం సిద్ధం

6లో..

చందూరు, అక్టోబర్ 3 : ప్రజల ఆకాంక్ష మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్ చందూరును రెవెన్యూ డివిజన్ కేంద్రంగా చేశారు. ఇటీవల ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా అధికారులు కార్యాలయాన్ని సిద్ధం చేశారు. బుధవారం ఆర్డీఓ కార్యాలయాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ప్రారంభించి అందుబాటులోకి తీసుకురానున్నారు.



ఇంద్రియాలలో మూసీపై లో లెవెల్ బ్రిడ్జికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

## బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి

రాజకీయాలకతీతంగా నిధులు విడుదల చేస్తున్న సీఎం కేసీఆర్

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీకి బుద్ధి చెప్పాలి

పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

3లో..